


www.manavaarthamirror.com

మన
# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

మంగళవారం
18 ఆగస్టు 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## ప్రజలను ఇబ్బంది పెడితే
# సహించేది లేదు



- 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు..
- 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని సూచన
- 22ఏలో ఉందని దరఖాస్తు తిరస్కరించొద్దని ఆదేశం
- భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలన
- రికార్డులు తనిఖీ చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

హైదరాబాద్ : 22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే దరఖాస్తును తిరస్కరించవద్దని

## ప్రజలకు అందుబాటులోకి
# సనత్‌నగర్

- సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లలో ఆస్పత్రుల నిర్మాణం మర్చిపోయారు
- వరంగల్‌లో పెద్ద మాటలు చెప్పి ఉన్న ఆస్పత్రిని కూల్చేశారు
- సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభోత్సవంలో కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం
- ఆయన, కుటుంబ సభ్యులు పదేళ్లలో ఫాంహౌస్‌లు కట్టుకున్నారని మండిపాటు
- వైద్యంపై ఖర్చును భవిష్యత్తు పెట్టుబడిగా చూస్తున్నట్లు వెల్లడి
- 32 నెలల పాలనలో వైద్యంపై



## తెలంగాణలో ముసాయిదా
# ఓటర్ల జాబితా విడుదల

- ఓటర్ల జాబితాలో మీ పేరు లేదా?.. ఇలా చేస్తే మళ్లీ ఓటు హక్కు పొందొచ్చు!
- పేరు గల్లంతైన వారు ఫారం-6తో దరఖాస్తు చేసుకోవచ్చు
- పేరు, ఫొటో, చిరునామాలో తప్పులుంటే ఫారం-8తో సవరణకు అవకాశం
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా.. వివరాలు తప్పక చెక్ చేసుకోవాలని సూచన





## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే
# భారీ కుట్ర భగ్నం

- ఐఎస్ఐ అండతో పనిచేస్తున్న షాజాద్ భట్టి ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామన్న అమిత్ షా
- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దాడుల కుట్రను భగ్నం చేశామన్న అమిత్ షా
- 14 రాష్ట్రాల్లో విస్తృతంగా

# సీఎం ఇంటిపైనే నిషేధిత

- హరీశ్‌రావు సంచలన ఆరోపణలు
- రేవంత్‌రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందన్న హరీశ్‌రావు
- ఆస్తులను జాబితాలో చేర్చిన ప్రాతిపదికపై సమగ్ర విచారణకు డిమాండ్
- నిషేధిత ఆస్తుల పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

హైదరాబాద్: నిషేధిత ఆస్తుల జాబితాపై తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చ మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసం కూడా ఆ జాబితాలో ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే,



## భోగాపురం నుంచి ప్రారంభమైన
# విమాన సర్వీసులు

- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో వాణిజ్య విమాన సేవలు ప్రారంభం
- ఉత్తరాంధ్ర యువత కలలకు కొత్త రెక్కలొచ్చాయన్న సీఎం చంద్రబాబు
- హైదరాబాద్ నుంచి వచ్చిన ఇండిగో విమానంతో మొదలైన కార్యకలాపాలు
- దాదాపు రూ.5,000 కోట్లతో జీఎంఆర్ గ్రూప్ నిర్మించిన ఆధునిక విమానాశ్రయం



2లో

# కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఫైర్..

- వందేమాతరం వివాదంపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు.. సోనియా, ఖర్గేపై ఫైర్
- తెలంగాణలో బీజేపీదే అధికారం అంటూ ధీమా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందంటూ బండి సంజయ్ ఆరోపణ
- తెలంగాణలో బీజేపీ ఒంటరిగానే పోటీ చేసి అధికారంలోకి వస్తుందని ధీమా



## కల్తీపై ఉక్కుపాదం..
# తెలంగాణలో కొత్తగా 'టీజీ సేఫ్'

- టీజీ సేఫ్ తొలి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అవినాష్ మహంతి
- ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ విభాగాలను కలిపి కొత్త అథారిటీ ఏర్పాటు
- ఆహార, ఔషధాల కల్తీని అరికట్టడమే ప్రధాన లక్ష్యం
- పైలట్ ప్రాజెక్టుగా హైదరాబాద్‌లోని క్యూర్






## టీజీఎస్ఆర్టీసీ 'మీటికెట్'.. ఒకే యాప్‌లో
## ఆర్టీసీ, మెట్రో, ఆటో, క్యాబ్ బుకింగ్

- సమూలంగా మారిన టీజీఎస్ఆర్టీసీ 'మీటికెట్' యాప్
- బస్సు టికెట్‌తో పాటు చివరి గమ్యానికి ఆటో, క్యాబ్ బుకింగ్ సౌకర్యం
- సొంతంగా ఆటోలు నడపబోమని స్పష్టం చేసిన ఆర్టీసీ యాజమాన్యం

## నైరుతి రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం..
## 85 శాతానికే
## పరిమితం కానున్న వర్షపాతం!



- దేశంలో 70 శాతానికి పెరిగిన కరువు ముప్పు అని స్కైమెట్ వెల్లడి
- బలపడుతున్న ఎల్ నినోనే వర్షాల లోటుకు ప్రధాన కారణం
- ఉత్తరాంధ్ర, రాయలసీమలోనూ గణనీయంగా వర్షపాతం లోటు
- సాధారణం కంటే తక్కువ వర్షాలేనన్న భారత వాతావరణ శాఖ

# డా, కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదిన వేడుక కు హాజరుకావాలని ప్రముఖులను ఆహ్వానించిన - సేవా సమితి సభ్యులు

**-ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి జన్మదిన ఆహ్వాన పత్రాన్ని అందించిన- డా, కపిల్ కుమార్ అగర్వాల్**

**-డా,కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదిన వేడుకల్లో పాల్గొని.. మా సేవా కార్యక్రమాలకు మరింత బలాన్ని చేకూర్చాలని విన్నపం.!**









మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్ణ నంది అవార్డు గ్రహీత, గ్లోబల్ ఐకాన్ అవార్డు గ్రహీత, డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదిన వేడుక కృష్ణ గోపాల్ సేవా సమితి అధికారులు, సమితి సభ్యులు ఈనెల 19న సరిగమ ఫంక్షన్ హాల్లో జరుగు కార్యక్రమాని ఘనంగా నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, యాదాద్రి దేవాలయ ఆలయ కమిటీ మెంబర్ ఈశ్వరమ్మ యాదవ్, ఉప్పల్ డిసిపి, జైపాల్ రెడ్డి, మల్ రెడ్డి రామ్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, చింతల్ రవికుమార్ మరి కొంతమంది ప్రముఖ నాయకులను కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు కలిసి డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ గారి జన్మదిన ఆహ్వాన పత్రికను వారికి అందజేశారు.

### కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ

నేటి సమాజంలో సేవే లక్ష్యంగా.! అనాథల కోసం.! అభాగ్యుల కోసం.! నిరుపేదల కోసం.! వృద్ధుల కోసం.! అనాథ పాఠశాల విద్యార్థుల కోసం.! దేవాలయాలకు వచ్చే భక్తుల కోసం గత 12 సంవత్సరాలుగా సేవ చేస్తున్న మా కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదిన వేడుకకు హాజరై వారిని ఆశీర్వదించి మా సమితి చేసే సేవా కార్యక్రమాలకు మరింత బలాన్ని చేకూర్చాలని తెలిపారు



# ప్రభుత్వ పాఠశాల అనాధ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందిస్తా- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్

**-సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉపాధ్యాయుల, విద్యార్థుల సమక్షంలో హామీ.!**

**-నా పుట్టినరోజు వేడుకలని మీ పాఠశాలలో జరుపుకుంటా.! పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ కార్యక్రమం చేపడతా.!**

**-తల్లితండ్రులను కోల్పోయిన 33 మంది అనాధ విద్యార్థులకు భవిష్యత్తులో అండగా నిలుస్తా- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్**






మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆగస్టు 19న కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజికవేత్త, డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లోని తల్లి- తండ్రులను కోల్పోయిన 33 మంది అనాధ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందిస్తానని సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థుల, ఉపాధ్యాయుల సమక్షంలో డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ ప్రకటించారు. ఈ నెల ఆగస్టు 19న నా పుట్టినరోజు సెలబ్రేషన్ ఈ పాఠశాలలోనే జరుపుకుంటానని అనాధ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందించి, పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని మా సంస్థ తరపున చేపడతామని తెలిపారు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్

# అందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

### బడంగ్ పేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నవారు మల్లారెడ్డి





బాలాపూర్, మన వార్త మిర్రర్

శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ పోచమ్మ అమ్మవార్ల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లుగా బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం నాడు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ, రాజీవ్ గృహకల్ప కాలనీ లో బోనాల పండుగ సందర్భంగా ఆయన కాలనీ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు శ్రీ పోచమ్మ అమ్మవార్లను ఆలయ కమిటీ సభ్యుల తో కలసి దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా నవారు మల్లారెడ్డి మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో గత రెండున్నర ఏళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న ప్రజా పాలన వల్ల రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తోందన్నారు. అలాగే మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాదయ్య గౌడ్,విజయ్,బాబ్జి,నర్సింహ,శామ్,దవళయ్య మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన చంటి,వంశీ,అనిల్,శివ,వినోద్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## కిష్టంపేట లో భక్తి శ్రద్ధలతో నాగ పంచమి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 17

తెలంగాణ సాంప్రదాయ సంస్కృతిలకు ప్రత్యేకగా నిలిచిన నాగుల పంచమి పర్వదినాన నాగదేవతకు తెలుగింటి ఆడపడుచులు పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేయడం అనాదిగా వస్తున్న విశేష ఆనవాయితీ. సోమవారం నాడు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లోని శివ భక్త మార్కండేయ స్వామి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, జ్ఞాన సరస్వతి మాత ఆలయశీ వద్ద గ్రామ మహిళలు నాగుల పంచమి పర్వదినం పురస్కరించుకొని పుట్టలో పాలు పోసి నాగ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. నాగుల పంచమి పురస్కరించుకొని గ్రామంలోని మహిళలు నూతన వస్త్రాలు ధరించి, పెద్ద ఎత్తున గ్రామశీ లోని శివ భక్త మార్కండేయ స్వామి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, జ్ఞాన సరస్వతి మాతవద్ద గల నాగులమ్మ పాము పుట్టలో పాలు పోసి నైవేద్యాలు సమర్పించి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ కార్యదర్శి ప్రతిభ సైతం విచ్చేసి నాగదేవతకు పాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగదేవత కృపాకటాక్షలతో రైతన్నలు సుభిక్షంగా జీవించాలని అన్నారు. రైతులు వ్యవసాయ క్షేత్రాలలో తమ పనుల్లో మునిగి ఉన్నప్పుడు పొలాలలో సంచరించే నాగుపాములు రైతులను కాపాడాలని నాగదేవతకు ప్రత్యేక పూజలు చేసినట్టు తెలిపారు.

# తమ ప్లాట్ల ను కబ్జా చేసిన అక్రమదారులకు అమ్ముడు పోయిన హయత్ నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

**సాహెబ్ నగర్ డివిజన్ లోని బృందావన్ మేడోస్ కాలనీ వాసుల ఆందోళన**

**అక్రమ దారులకు అమ్ముడు పోయిన టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించిన మాజీ కార్పొరేటర్ సామా ప్రభాకర్ రెడ్డి**



ఎల్బీనగర్, 16 ఆగస్టు: పేదలు కొనుగోలు చేసిన ప్లాట్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. హయత్ నగర్ రెవెన్యూ పరిధిలోని సాహెబ్ నగర్ డివిజన్ లోని బృందావన్ మేడోస్ కాలనీవాసులు ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... బృందావన్ మేడోస్ కాలనీలో సామిడి రామిరెడ్డి ఇతరులు సర్వే నెంబర్ 130లో ఉన్న 7.24 ఎకరాల్లో 1979లో మొత్తం 122 ప్లాట్లుగా చేసి విక్రయించారన్నారు. ఆయా లే అవుట్ ప్లాట్లకు జీహెచ్ఎంసీ నుంచి 1989లో ఇంటి నిర్మాణాలకు అధికారులు అనుమతులు ఇచ్చారని తెలిపారు. అయితే, 2013లో భీంరెడ్డి సుగుణ అనే మహిళ నకిలీ పత్రాలు సృష్టించి, 1.24 ఎకరాల భూమిని తనదేనని ఆక్రమించినట్లు ఆరోపించారు. 1.24 ఎకరం భూమిలో సామిడి రామిరెడ్డి విక్రయించిన 35 ప్లాట్ల యజమానులు ఇప్పుడు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రెవెన్యూ రికార్డులు పరిశీలించగా భీంరెడ్డి సుగుణ 1946లో నారాయణగూడకు చెందిన వీణారాణి అనే మహిళ నుంచి 1.24 ఎకరాల భూమిని కొన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించినట్లు ఆయన పేర్కొన్నారు. 35 ప్లాట్ల యజమానులు తమకు న్యాయం చేయాలని మల్కాజిగిరి మున్సిపల్ హయత్ నగర్ సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సర్కిల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం భీంరెడ్డి సుగుణకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. అక్రమంగా ఆక్రమించిన భూమిలో సుమారు 600 గజాల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా సుగుణ అనే మహిళ అపార్ట్మెంట్ నిర్మిస్తున్నారని తెలిపారు. అసలైన హక్కుదారులకు న్యాయం చేయాల్సిన ఎల్బీనగర్ జోనల్ మున్సిపల్ అధికారులు అమ్ముడుపోయారని సామ ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని ఫ్లాట్ల యజమానులు కోరారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు మంతురు దత్తారెడ్డి, రాహుల్ రెడ్డి, వేణుగోపాల్, సామ వెంకట్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఎంసీ మోహన్, బృందావన్ మేడోస్ కాలనీ అధ్యక్షుడు శశి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం మోపాలి




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 17...: మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత, గ్రామ ప్రజలు దూరంగా ఉండాలని కోరుతూ వెల్లంకి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గంజాయి, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నకరకంటి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులను చైతన్యపరచడంతో పాటు గ్రామంలో చెడు అలవాట్లను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.సదస్సులో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్. అశోక్ మాట్లాడుతూ.. గంజాయి, మద్యం, గుట్కా, సిగరెట్లు తదితర మత్తు పదార్థాలు మానవ సంబంధాలను దెబ్బతీస్తాయని అన్నారు. మత్తు పదార్థాల కారణంగా కుటుంబాలు విచ్ఛిన్నమై అనేక సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. గంజాయిపై ప్రభుత్వం మరింత కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సర్పంచ్ ఈడెం శ్రీనివాసు, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపాముల పెద్దులు, వార్డు సభ్యుడు గంజి భాస్కర్, గోధుమల సోమప్ప, ఎడ్ల సంజీవరెడ్డి, ఢిల్లీ ప్రమోద్‌రెడ్డి, తాటిపాముల స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఎస్ టి మోర్చా నూతన కార్యవర్గశీ నియామకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 17భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ బోగశ్రావని ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా రాయికల్ మండల నూతన ఎస్ టి మోర్చా కార్యవర్గం నియమించబడినది. భుక్య సుమన్ నాయక్ అధ్యక్షుడు, పల్య బలరాం ఉపాధ్యక్షుడు, భుక్య బలరాం ఉపాధ్యక్షుడు, భుక్య రాజు ప్రధాన కార్యదర్శి, ఆంగోత్ దశరథం సహా కార్యదర్శి, కుర్ర భూమేష్, మాలవత్ విశాల్ కార్యవర్గ సభ్యులు పైన పేర్కొన్న పదవులు తక్షణమే అమల్లోకి వస్తాయి. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నవేని వేణు, ఎస్ టి మోర్చ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి నాయక్, మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, స్టేట్ బేరర్ హాపవత్ గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి వట్టిమల శ్రీను, ధర్మాజీపేట సర్పంచ్ వాకిటి గంగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపేట లో ఘనంగా శ్రీరామ కలశ హృదయ యాత్ర...

### అష్టాక్షరి, పంచాక్షరి ల ఏకత్వమే శ్రీరామ నామం...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 17

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో కొత్తపేట శ్రీ నాగాలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర ఘనంగా జరిగింది. అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, గుగ్గిల్ల రాము లు శ్రీరామ కలశం, చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని సర్పంచ్ లు మీనుగు రాజగంగు అంజయ్య, ఒడ్డెర కాలనీ సర్పంచ్ పల్లపు వెంకటేష్, శ్రీరాజరాజేశ్వర నాగాలయ చైర్మన్ దానవేని రాము యాదవ్ లకు అందజేయడంతో "జై శ్రీరామ్" నినాదాలతో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిహరుల ఏకత్వ నామమే శ్రీరామ నామమని, అష్టాక్షరిలో రా పంచాక్షరిలో మ అక్షరాలతో ఏర్పడినదే శ్రీరామ నామమని భగవత్ నామస్మరణతోనే దేశానికి, ధర్మానికి రక్షణ లభిస్తుందని, సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. లోకకల్యాణం, దేశానికి--ధర్మానికి రక్షణ, ధర్మపాలకుల పరిరక్షణ, ధర్మస్థాపన జరగాలని శ్రీరాముడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపిటిసి చింతలపెల్లి గంగారెడ్డి, చంద్రశేఖర్, దానవేని సతీష్, చెట్పెల్లి గౌతమ్, ఆలయ ఏవో విక్రమ్ గౌడ్, బేక్కం తిరుపతి, గాజవేణి సురేష్, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే అమలు చేయాలి... జింకల మల్లేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్, ఆగస్టు 17:

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై కోర్టు విధించిన స్టేను ఎత్తివేసి, అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి కేటీఆర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి చిలకలగూడ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ హైదరాబాద్ మాజీ జనరల్ సెక్రటరీ జింకల మల్లేష్ మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు అండగా నిలిచే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు విధించిన స్టేను ఎత్తివేసి లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు జింకల మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు.



## డా. నాగమోహన్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

### ...బీజేపీ రాష్ట్ర నాయకుడు కొన్నే సంపత్ ఆధ్వర్యంలో సన్మానం

సికింద్రాబాద్,, మెట్రో ఉదయం, ఆగస్టు 17: గాంధీ ఆసుపత్రి మెడికల్ కాలేజీ ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి (హెచ్ఓడీ), వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. నాగమోహన్ జన్మదిన వేడుకలు ఆదివారం ఆత్మీయ వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు కొన్నే సంపత్ ఆయనను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొన్నే సంపత్ మాట్లాడుతూ వైద్య విద్యా రంగంలో డా. నాగమోహన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. వైద్య విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలుస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ నారాయణ, ఎం.ఎన్. రావు, ఓయూ డా. గంగాధర్, సంతోష్ కుమార్, రేవంత్ కుమార్, ప్రశాంత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొని డా. నాగమోహన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో పలువురు వైద్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొని డా. నాగమోహన్‌ను అభినందించారు.

# ప్రభుత్వం నిలిపివేసిన ప్రజా సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి

### రాయికల్ మండల కేంద్రంలో బి.ఆర్.యస్ శ్రేణుల నిరసన కార్యక్రమం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 17 గత ప్రభుత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలను నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్య తీరును ఖండిస్తూ, ఆర్హులైన వృద్దులకు , బీడి కార్మీకులకు ఆసరా పించన్ లో అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ రాయికల్ మండల, పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నిలిపివేసిన ప్రజా సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి, రైతు భీమా ప్రీమియంను వెంటనే చెల్లించాలని, రైతులకు ఎలాంటి ఆంక్షాలు లేకుండా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలి, విద్యార్థులకు నిలిపివేసిన ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగింది. లేనియడల బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం ర్యాలీగా వెళ్లి ఎంపీడీఓ ఆఫీస్ నందు ప్రజావాణి లో దరఖాస్తు సమర్పించడం జరిగింది. ఈ కార్యకమంలో మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు రాకేష్ నాయక్, సర్పంచ్ గుమ్మడి సంతోష్, ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు, మహేష్ గౌడ్, నాయకులు కొయ్యాడి మహిపాల్ రెడ్డి , మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, నాగరాజు, గంగాధర్, ఎనుగంటి రవి, సుధీర్ రెడ్డి, కన్నక మహేందర్, అత్తినేని గంగారెడ్డి, చాంద్ పాషా, దివాకర్ రెడ్డి, ప్రశాంత్ రావు, రాజేందర్ గౌడ్, కోసరి మహేష్, మురళి, రమాపతిరావు, రాజేశ్వర్రావు, రోట్టె శ్రీను, శివనీతి గంగారెడ్డి, సోహైల్, సుతారి తిరుపతి, నరేష్, నవీన్, షాకీర్, గంగమల్లయ్య, సత్యనారాయణ, అనుమల్ల మహేష్, రాంప్రసాద్, జానా గంగాధర్, మహేందర్ యాదవ్, కట్కం సాయి, రాజేష్, కొమ్ముల గంగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, జలపతిరెడ్డి, రమణారెడ్డి, నరేష్ గౌడ్ , చంద్రయ్య, రాంచంద్రరావు, తిరుపతిరెడ్డి, చిలక శ్రీను, పురుషోత్తం, నాగుల మహేష్, పడాల సత్యం, మధు, రాజు, దారవత్ శ్రీను, సత్యంగౌడ్, లక్ష్మారెడ్డి, మంగిలాల్, బుజ్జక్క, అదిత్య, నర్సింహారెడ్డి, శేఖర్, అస్లాం, సాగర్, పెద్ద సంఖ్యలో బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు.

# హైకోర్టులో స్టే కారణంగానే పథకాలు అమలులో జాప్యం...!

### పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 17

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతను సవాలు చేస్తూ అడ్వకేట్ విజయ్ గోపాల్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా చెక్కుల పంపిణీలో జాప్యం ఏర్పడిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్ అన్నారు. సోమవారం రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన నిరుపేద ఆడ బిడ్డ కుటుంబానికి కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ హైకోర్టు పిటిషన్ తోనే జాప్యం ఏర్పడిందని తెలిసి కూడా బిఆర్ఎస్ నాయకులు రోడ్డెక్కి ధర్నా చేయడం విడురంగా ఉందన్నారు. అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ పథకాల అమలను చూసి ఓర్వలేక ఉనికి కోసమే నిరసన తెలుపుతున్నారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లను,పెన్షన్ ఇవ్వలేదని 2 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పెన్షన్ వచ్చే భర్త మృతి చెందితే భార్యకు వితంతు పింఛన్ వచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం 7 రకాల పింఛన్ల కు ప్రభుత్వం దరఖాస్తుకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రజలు సంతోషంగా పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని వారిని తప్పుదోవ పట్టించేందుకు నిరసనలు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు. అర్హులైన వారు ఈపాస్ ద్వారా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ దరఖాస్తులు తీసుకుంటుందని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేస్తున్నారని పథకం అమలు ఎక్కడ ఆగలేదన్నారు. బీడీ పెన్షన్ టేకేదార్ పెన్షన్ లేబర్ అధికారుల ద్వారా ప్రభుత్వం సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పథకాలపై దాఖలైన పిటిషన్ ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణలో ఉండగా తదుపరి విచారణను సెప్టెంబర్ 9కు వాయిదా వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, నాయకులు పిప్పోజి మహేందర్ బాబు, సుధావేణి మురళి, అల్లే పురుషోత్తం, సుదర్శన్, ముక్కెర ప్రసాద్, అనుమండ్ల చంద్ర తేజ,కాసవేని రాజేష్, గట్టు నవీన్, కొత్తపెల్లి అరవింద్, కటుకం సాయి తదితరులు పాల్గొన్నారు.

# బోధనాభ్యసనలను సరళతరం చేసిన సంస్కర్త సువర్ణ వినాయక్

### అభినందన సభలో వక్తలు

### పాఠ్యపుస్తకాల రూపశిల్పి సువర్ణ వినాయక్ కు ఘన సన్మానం

### జగిత్యాల తెలుగుభాషా వికసిత సమితి ఆధ్వర్యంలో అభినందనోత్సవం



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 17

విద్యావిధానంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ తెలుగు పాఠ్యపుస్తకాలను రూపొందించడమే కాక బోధనాభ్యసనలో కూడా పెనుమార్పులకు తెరలేపిన వ్యక్తి శ్రీ సువర్ణ వినాయక్ అని కరీంనగర్ కు చెందిన ప్రముఖ సాహితీవేత్త, కవి, అవధాని శ్రీ గంధ్ర లక్ష్మణ్ రావు అన్నారు. తెలుగు భాషా బోధనా వ్యూహాల్ని రూపొందించడమే కాక, పలు ఉపాధ్యాయ శిక్షణల ద్వారా టీచర్ల నైపుణ్యాలను పెంచడంలో విశేషంగా కృషిచేశారని కొనియాడారు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (ఎస్.సి.ఇ.ఆర్.టి) లో తెలుగు పాఠ్యపుస్తకాల కోఆర్డినేటర్ గా పనిచేసి ఇటీవల ఉద్యోగవిరమణ చేసిన సందర్భంగా శ్రీ సువర్ణ వినాయక్ కి జగిత్యాల జిల్లా తెలుగు భాషావికసిత సమితి (తెలుగు ఫోరం) ఆధ్వర్యంలో సోమవారం అభినందనోత్సవం నిర్వహించారు. జిల్లాకు చెందిన తెలుగు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనను ఘనంగా సత్కరించారు. జగిత్యాల డిసిఇబి సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశానికి హాజరైన గంధ్ర లక్ష్మణ్ రావు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల రూపకల్పనలో సువర్ణ వినాయక్ కృషి అణువణువునా కనిపిస్తుందని పేర్కొన్నారు. పాఠ్యాంశాల కూర్పు ఒక పాఠ్య ప్రణాళిక లాగా తయారుచేసి ఉపాధ్యాయులకు బోధనను సులభతరం చేశారని కొనియాడారు. తెలుగు పాఠ్యపుస్తక రచయిత శ్రీ గాజుల రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల మీద పడుతున్న బోధనాభ్యసన పరమైన, సిసిఇ పరమైన అనేక భారమైన విషయాలను సరళీకరణ చేసి అధికారుల ద్వారా వచ్చే ఒత్తిడిని తగ్గించే ప్రయత్నం చేసినవారు శ్రీ సువర్ణ వినాయక్ అన్నారు.సన్మాన గ్రహీత శ్రీ సువర్ణ వినాయక్ మాట్లాడుతూ తాను తన 42 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ప్రభుత్వ బడులు, బడిపిల్లలు, భాషాభివృద్ధికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చి పనిచేశానన్నారు. పిల్లలు భాషను ఎట్లా అభ్యసిస్తారు. కృత్యాధార బోధన ద్వారా బోధనాభ్యసనను మరింత సరళతరం ఎట్లా చేయవచ్చో విశేషంగా అధ్యయనం చేయడం ద్వారా ఎన్.సి.ఇ.ఆర్.టి గుర్తింపు పొందామన్నారు. తద్వారా ఆధునిక భాషాబోధనా వ్యూహాలను రూపొందించి రాష్ట్ర స్థాయిలో ఎస్ సి ఇ ఆర్ టి ద్వారా పలు ఉపాధ్యాయ కరదీపికలు రూపొందించి టీచర్లకు వృత్యంతర శిక్షణలు అందజేశామని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సిసిఇ విధానం ద్వారా పిల్లల నైపుణ్యాలు, సామర్థ్యాల పెంపు జరిగేలా పాఠ్యపుస్తకాల రూపకల్పన చేశామన్నారు. దానికి గుర్తింపుగా జగిత్యాల తెలుగు భాషోపాధ్యాయులు తనకు అభినందన కార్యక్రమం నిర్వహిచడం సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. కటుకోజ్వల మనోహరాచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జగిత్యాల డిసిఇబి కార్యదర్శి శ్రీ మురళి మోహనాచారి, జగిత్యాలకు చెందిన ప్రముఖ వైద్యులు డా. వేణుబాబు, పాఠ్యపుస్తక రచయిత గాజుల రవీందర్, తదితరులు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఫోరం అధ్యక్షుడు బి. శేషగిరి, ప్రధాన కార్యదర్శి డా. ముత్యంపేట గంగాధర్, సలహాదారులు శ్రీ ఎ. సూర్యనారాయణ, చందా సత్యనారాయణ, పిన్నంశెట్టి భాను, రామకృష్ణ శాస్త్రి, లిఫ్ట్ అధ్యక్షుడు డా. శ్రీనివాస్, కటుకం కవిత, హమీదుల్లాఖాన్, జనార్ధనాచారి, శ్రీనివాస చారి, శివప్రసాద్, వేణుగోపాల్ తదితరులతో పాటు పెద్దసంఖ్యలో తెలుగు భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.

# తార్నాక లో ఘనంగా బండ కార్తీక చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు.

### ....హాజరైన ప్రముఖులు.



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అగస్ట్ 17....తార్నాకలోని తన నివాసంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావుతో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బిజెపి స్టేట్ జనరల్ సెక్రెటరీ గౌతమ్ రావు, వైస్ ప్రెసిడెంట్లు కొల్లి మాధవి, కళ్యాణ్ నాయక్, స్టేట్ సెక్రటరీస్ బండారు విజయలక్ష్మి, రవి, బద్దం మైపాల్ రెడ్డి, స్టేట్ మహిళా మోర్చా ప్రెసిడెంట్ శిల్పారెడ్డి, ఎస్టీ మోర్చా ప్రెసిడెంట్ రవి నాయక్, మహంకాళి జిల్లా ప్రెసిడెంట్ భరత్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లు రవి చారి, అమృత, ఉమా రమేష్ తో పాటు పలువురు బిజెపి రాష్ట్ర కార్యవర్గ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ నాయకులు, ముఖ్య నేతలు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో సికింద్రాబాద్, తార్నాక పరిసర ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరైనారు. గతంలో మాజీ మేయర్గా హైదరాబాద్ నగర అభివృద్ధికి బండ కార్తీక చంద్రారెడ్డి అందించిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆమె నూతన ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగాలని ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు ఆకాంక్షించారు.తన జన్మదిన వేడుకలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ బండ కార్తీక చంద్రారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.






## ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది..

### మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి అడ్లూరి..

### కొండగట్టు రోడ్డు ప్రమాదంపై స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్..

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 17

జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద కరీంనగర్ – జగిత్యాల రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కొండగట్టు బస్సు ప్రమాద విషయం తెలుసుకున్న మంత్రి అడ్లూరి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడారు. ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. రోడ్డు ప్రమాద సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా ఎస్పీని ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు.

## ప్రజావాణి ని సద్వినియోగం చేసుకోవాలి

### -ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ -



వార్త మిర్రర్,మందమర్రి, ఆగస్ట్17:

మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అదికారి ఎన్ రాజేశ్వర్ కోరారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయం లో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించి మాట్లాడారు. మండలం లోని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రానికి వెళ్ళకుండా మండల స్థాయిలోనే ప్రజావాణిని నిర్వహించడం జరుగుతుందని, అన్ని శాఖల అదికారులు అందుబాటులో ఉంటారని సమస్యలు తక్షణం పరిష్కార మవుతాయన్నారు. ఈ సందర్భంగా మండలం లోని శంకరపల్లి గ్రామంలో పాలవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని, కెకె5 గని నుండి గ్రామం వరకు రోడ్ తో పాటు అంతర్గత సిసి రోడ్లు నిర్మించాలని, గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తి చేయాలని, పాఠశాలలో వంటగదిని నిర్మించాలని, రేషన్ షాపు ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని అందచేశారు. అలాగే మండలంలోని ఎర్రచెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన 30 ఎకరాల భూమిని గుర్తించి హద్దురాల్లు ఏర్పాటు చేయాలని, చెరువు భూమి ఆక్రమణలపై విచారణ జరిపించాలని కోరుతు తెలంగాణ జనసమితి నాయకులు బచ్చలి ప్రవీణ్ కుమార్, పట్టణ శివారులోని సర్వే నెంబర్ 347/2 లోని 3 ఎకరాల 20 గుంటల భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఫాంహౌజ్ ను తొలగించి అట్టి భూమిని ప్రభుత్వం స్వాదీనం చేసుకొని నిరుపేదలకు, అర్హులైన జర్నలిస్టులకు ఇంటిస్థలాలకు కెటాయించాలని కోరుతు బహుజన సమాజ్ పార్టి జిల్లా అద్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ వినతి పత్రం అందచేశారు. అంతేకాకుండా ఫించన్లు, డబుల్ బెడ్రూం ఇళ్ళు మంజూరు చేయాలని పలువురు వినతిపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ, వివిద శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## ఏఐవైఎఫ్ 3 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 17

సెప్టెంబర్ 8,9,10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు.చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఏఐవైఎఫ్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత ప్రధాన పాత్ర పోషిస్తుందని, దేశంలో ప్రజాస్వామ్య లౌకిక విలువల పరిరక్షణ కోసం ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని. యువత చెడు వ్యసనాలకు చెడు మార్గాలకు దూరంగా ఉంటూ సమాజానికి తమ వంతు సేవ చేయాలని, దోపిడీ అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. సమగ్ర యువజన విధానం అమలు కోసం, విద్య వైద్య ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని, తరుణంలో యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర మూడో మహాసభలు భవిష్యత్తు యువజన ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొందూరు వెంకటేష్, ఎఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన భాస్కర్, బరిగెల వేణు, ఉడుత రాజు, బత్తుల సాయి తేజ, భాను, సిపిఐ నాయకులు ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు తదితరులు పాల్గొన్నారు...



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కేజీబీవీ విద్యార్థులు ఎంపిక

### -కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కంది భవాని

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 17

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు అండర్ -18 అండర్ -14 క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల కళాశాల స్పెషల్ ఆఫీసర్ కంది భావాని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు హనుమకొండ జిల్లాలోని జవహర్లాల్ నెహ్రూ అథ్లెటిక్స్ స్టేడియంలో ఈనెల 26,27 తేదీలలో నిర్వహించనున్న 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్- 14, అండర్ -16, అండర్ -18, అండర్ -20 బాల బాలికల సౌత్ జోన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ క్రీడ పోటీలకు తమ పాఠశాల విద్యార్థినీలు ఎంపిక కావటం సంతోషంగా ఉందన్నారు. అండర్ -18 విభాగంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పి అంజలి శ్రీ, ఎం పూజిత,వి.శ్రావణి,ఎం సిరి, ఆర్ రమ్య శ్రీ, ఏ అక్షయ, బి అమృతలు ఎంపికైనట్లు కళాశాల స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. అలాగే అండర్- 14 విభాగంలో 8,9 తరగతి విద్యార్థులు బి మన్విత, కే అక్షర, ఏ మోక్ష శ్రీ, ఎస్కే నాస్య లు వివిధ విభాగాలలో ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కంది భవాని మాట్లాడుతూ... ఈనెల 26,27 తేదీలలో జరిగే సౌత్ జోన్ అథ్లెటిక్స్ విభాగాలలో విద్యార్థులు విజయం సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, పట్టణానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను క్రీడల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దిన పి.ఈ.టి అనిత ను స్పెషల్ ఆఫీసర్ అభినందించారు.

# వందేమాతరం గీతాలాపనతో నిరసన తెలిపిన బీజేవైఎం..







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 17

కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయగీతం వందేమాతరం పట్ల అవమానకరంగా వివరించారని ఆరోపిస్తూ చౌటుప్పల్ లో బీజేపీ బీజేవైఎం నాయకులు విద్యార్థులు కలిసి గీతాన్ని ఆలోపిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డు నేతాజీ విగ్రహం దగ్గర నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశి గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులు నాయకులు వందేమాతర గీతాన్ని ఆలాపించి దేశభక్తి జాతీయ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బీజేవైఎం నల్గొండ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్ మాట్లాడుతూ స్వతంత్ర సమయంలో ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపిన వందేమాతరం గీతాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని వారు అన్నారు. జాతీయ చిహ్నాలు జాతీయ గీతాలు దేశభక్తికి సంబంధించిన ప్రతికలు రాజకీయాలకు కచ్చితంగా గౌరవించాలని అవసరం ఉందని సతీష్ తెలిపారు. భవిష్యత్ తరాలకు దేశభక్తి జాతీయ సమైక్యత స్వతంత్ర సమర విలువలను తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ బిజెపి చౌటుప్పల్ పట్టణ అధ్యక్షురాలు కదారి కల్పన,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్,సీనియర్ నాయకులు రమణ శంకర్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి,బత్తుల జంగయ్య,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురేష్,చిరంజీవి,పోలేపల్లి లక్ష్మి,ఉడుగు వెంకటేశం,బీజేవైఎం నాయకులు ఉప్మాగుల నాగరాజు,పందుల శరత్ కుమార్, గౌతమ్,ప్రకాష్,కార్తీక్,సన్నీ, నాగరాజు, స్థానిక ప్రజలు పాల్గొని వందేమాతరంతో దేశభక్తిని చాటుకున్నారు...

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ . ఓ పై చర్యలు తీసుకోవాలి

### దేవరకొండ ఆర్డీఓ పద్మప్రియకు ఎస్ఎఫ్ఐ వినతి..




దేవరకొండ ఆగస్టు 17 వార్త మిర్రర్::::నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జాతీయ జెండాను తలకిందులుగా ఆవిష్కరించిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో పద్మప్రియ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ..జాతీయ జెండా ఆవిష్కరణలో చోటుచేసుకున్న ఈ ఘటనపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.అదేవిధంగా జాతీయ జెండాకు సంబంధించిన నిబంధనలను కచ్చితంగా పాటించేలా విద్యాసంస్థలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని,ఘటనకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను బాధ్యతాయుతంగా నిర్వ హించేలా అధికారులు పర్యవేక్షణ పెంచాలని వారు కోరారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు రామావత్ రాజేష్,నేతళ్ల జయరాం, పరమేష్,సుధాకర్, ప్రణయ్ కార్తీక్,మనోహర్,వాసు తదితరులు పాల్గొన్నారు..

# వైద్యరంగంలోనే అద్భుతం

### 830 గ్రాముల పసిపాపకు ప్రాణదానం

### మలక్‌పేట్ యశోదా వైద్యుల అసాధారణ విజయం




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 17

సకాలంలో అందించిన ప్రసూతి వైద్య జోక్యం, అత్యాధునిక నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ వైద్యంతో మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు ఒక పసిపాప ప్రాణాన్ని కాపాడి అసాధారణ విజయాన్ని సాధించారు. కేవలం 28 వారాల 2 రోజులకే, 830 గ్రాముల అతి తక్కువ బరువుతో జన్మించిన ఆ శిశువును సురక్షితంగా 1.51 కిలోల బరువుకు చేర్చి, ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేశారు.తల్లికి గతంలో గర్భస్రావాలు, డివిటి, అధిక రక్తపోటు వంటి క్లిష్టమైన వైద్య చరిత్ర ఉంది. ప్రస్తుత గర్భధారణలో ప్లాసెంటాలో కోరియోఆంజియోమా, యుటెరోప్లాసెంటల్ ఇన్‌సఫిషియెన్సీ, ఫీటల్ గ్రోత్ రిస్ట్రిక్షన్ వంటి తీవ్ర సమస్యల వల్ల శిశువు ఎదుగుదల తగ్గి ప్రమాదకరంగా మారింది.గైనకాలజిస్ట్ డాక్టర్ లేపాక్షి దాసరి ఆధ్వర్యంలో సకాలంలో సరైన ప్రసూతి నిర్ణయం తీసుకుని ప్రసవం జరిపించారు. నెలలు నిండకుండా పుట్టిన ఈ పసిపాపకు ఒకదాని వెంట మరొకటిగా తీవ్రమైన అనారోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. ఊపిరితిత్తులు పరిపక్వం చెందకపోవడంతో రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ ఎదురైంది. సర్ఫాక్టెంట్ చికిత్సతో పాటు ఎన్ఐపిపివి, సిపిఏపి, ఎస్ఐఎంవి విధానాల్లో శ్వాస సహాయాన్ని అందించారు. నియోనేటల్ హైపర్‌గ్లైసీమియాకు ఇన్సులిన్ చికిత్స, హైపర్‌నాట్రీమిక్ డీహైడ్రేషన్ నియంత్రణ, గుండె సంబంధిత పిడిఏ (పేటెంట్ డక్టస్ ఆర్టీరియోసస్) సమస్యకు ప్రత్యేక వైద్యం అందించారు. ప్రాబబుల్ సెప్సిస్, బయోకెమికల్ మెనింజైటిస్, థ్రాంబోసైటోపీనియా, జీర్ణవ్యవస్థ డిస్‌మోటిలిటీ, ప్రీటర్మ్ జాండిస్, కొలెస్టాసిస్ వంటి అనేక సమస్యలను నియోనాటాలజిస్ట్ డాక్టర్ సత్యప్రియ సాహూ నాయకత్వంలోని బృందం నిరంతరం పర్యవేక్షిస్తూ సమర్థవంతంగా చికిత్స అందించింది. వైద్యుల నిరంతర శ్రమ, అత్యాధునిక సాంకేతికతతో క్రమంగా కోలుకున్న చిన్నారి బరువు 1.51 కిలోలకు చేరింది. ఇంతటి సంక్లిష్టమైన కేసులో విజయం సాధించడంపై ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, ఏ వాసుకిరణ్ రెడ్డి లు ఆనందం వ్యక్తం చేశారు. అత్యవసర నియోనేటల్ వెంటిలేటరీ సపోర్ట్, నిరంతర మానిటరింగ్ మరియు అనుభవజ్ఞులైన వైద్యబృందం వల్లే ఈ అద్భుతం సాధ్యమైందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఎ. వాసుకిరణ్ రెడ్డి -- 97057 71230 / 99499 98378 నెంబర్లలో సంప్రదించాలని వారు తెలిపారు.



## ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

### చౌటుప్పల్ గౌడ సంఘం సంయుక్త కార్యదర్శి

### చెరుకు లింగస్వామి గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 17

హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చౌటుప్పల్ గౌడ సంఘం సంయుక్త కార్యదర్శి చెరుకు లింగస్వామి గౌడ్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి చౌటుప్పల్ మండలం నుంచి గౌడ కులస్తులు పార్టీలకు అతీతంగా అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వీరత్వం, పోరాట స్ఫూర్తి, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రతి గౌడ కుటుంబం ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని చెరుకు లింగస్వామి గౌడ్ కోరారు.

## లోన్లు తీసుకునేవారికి ఆర్బీఐ గుడ్ న్యూస్.. వడ్డీ రేట్లపై కొత్త రూల్స్.. ఇకపై అలా కుదరదు..

ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. రుణాలు తీసుకునేవారికి ఉపయోగపడేలా మరిన్ని రూల్స్ తీసుకొచ్చింది. బ్యాంకులు రుణాలకు సంబంధించిన బెంచ్‌మార్క్‌ను ఏకపక్షంగా మార్చలేవు,. ముందుగా ఖాతాదారుడి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. బేస్ రేటుపై ఆర్బీఐ కొత్త నిబంధనలను రూపొందింది. లోన్లు తీసుకునేవారి ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా వీటిని తీసుకొచ్చింది.లోన్లు తీసుకునేవారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్ న్యూస్ తెలిపింది. వడ్డీ రేట్లను ఇకపై బ్యాంకులు ఎలా పడితే అలా మార్చలేవు. ఏకపక్షంగా వడ్డీ రేట్లను బ్యాంకులు నిర్ధారించలేవు. ఒకవేళ వడ్డీ రేట్లకు సంబంధించి బెంచ్ మార్క్‌లో ఏమైనా మార్పులు చేయాలంటే ఖచ్చితంగా వినియోగదారుడి నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియారుణ వడ్డీ రేట్లకు సంబంధించి కొత్త ఫ్రేమ్ వర్క్ తాజాగా విడుదల చేసింది. వడ్డీ రేట్లను నిర్ణయించే బేస్ రేటుపై ఆర్బీఐ పలు నిబంధనలు రూపొందించింది. బ్యాంకులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఖాతాదారులు నష్టపోతున్నారు. దీంత ఖాతాదారులు నష్టపోకుండా వారిని రక్షించేందుకు ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది.ఆర్బీఐ కొత్త రూల్స్ ఇవే..రుణ ధరలను నిర్ణయించడంలో మరింత పారదర్శకత తీసుకొచ్చేందుకు ఆర్బీఐ ఈ కొత్త రూల్స్ తీసుకొస్తోంది. స్థిర, ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు, బెంచ్ మార్క్ ఎంపిక, వడ్డీ రేట్లలో మార్పులు, స్ప్రెడ్‌లు , ప్రస్తుత రుణాలు వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ నిబంధనల ప్రకారం రుణగ్రహీత అనుమతి లేకుండా రుణ బెంచ్‌మార్క్‌ను మార్చలేరు. కొత్త వడ్డీ రేట్లు, బెంచ్ మార్క్ మార్పుకు ముందు వర్తించే రేటు కంటే ఎక్కువ ఉండకూడదు. కేవలం బ్యాంక్ ఒక బెంచ్ మార్క్ నుంచి మరో బెంచ్ మార్క్‌కు మార్చినంత మాత్రాన రుణగ్రహీతలు రుణ ఖర్చుల్లో ఆకస్మిక పెరుగుదలను ఎదుర్కొలేరు. ఇక బేస్ రేటు మార్పు వల్ల రుణగ్రహీతకు ఎలాంటి హాని కలగకుండా బ్యాంకులు తప్పనిసరిగా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ఇక మార్పులు చేసినప్పుడు ఖాతాదారుడి నుంచి ఎలాంటి రుసుంలు వసూలు చేయకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఆర్బీఐ ప్రతిపాదనలు ఇవే..ఇక ఫ్లోటింగ్ రేట్ రుణానికి ఉపయోగించే బెంచ్‌మార్క్ ఇకపై అందుబాటులో లేని పరిస్థితులను కూడా ఆర్‌బీఐ తన గైడ్‌లైన్స్‌లో ప్రస్తావించింది. అటువంటి సందర్భాల్లో రుణగ్రహీత ప్రతికూలంగా ప్రభావితం కాకుండా చూసుకుంటూ.. రుణదాత ఆ రుణాన్ని మరొక బెంచ్‌మార్క్‌కు మార్చాల్సి ఉంటుంది. అసలు బెంచ్‌మార్క్ అందుబాటులో లేనప్పుడు ఏ బెంచ్‌మార్క్ వర్తిస్తుందో నిర్దేశిస్తూ రుణ ఒప్పందంలో ఒక ఫాల్‌బ్యాక్ నిబంధనను చేర్చవచ్చు. అంతర్గత లేదా బాహ్య బెంచ్‌మార్క్‌లకు అనుసంధానించబడిన